## క్లుప్తంగా

### తెలంగాణ భవన్‌కు తరలిన బీఆర్‌ఎస్‌ నాయకులు


తెలంగాణ భవన్‌లో మండల నాయకులు

ఎల్లారెడ్డిపేట: తెలంగాణ భవన్‌లో గురువారం బీఆర్‌ఎస్‌ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ కేటీఆర్‌ అధ్యక్షతన నిర్వహించిన కరీంనగర్‌ పార్లమెంట్‌ స్థాయి ఎన్నికల సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి బీఆర్‌ఎస్‌ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎల్లారెడ్డిపేట ఎంపీపీ పిల్లి రేణుక, జెడ్పీటీసీ చీటి లక్ష్మణరావు, బీఆర్‌ఎస్‌ మండలాధ్యక్షుడు, సెస్‌ డైరెక్టర్‌ వరుస కృష్ణహరి, సింగిల్‌విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ వద్నాల నర్సయ్య, నాయకులు బండారి బాల్‌రెడ్డి, అప్సరా అజ్జు, నంది కిషన్‌, నమిలికొండ శ్రీనివాస్‌, రాజిరెడ్డి, వాసరవేణి దేవరాజు, సీత్యానాయక్‌ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేటకు చెందిన రేవూరి దేవయ్య ఈనెల 12న తన నూతన గృహ ప్రవేశానికి రావాలని కేటీఆర్‌ను ఆహ్వానించారు.

### డాక్టర్‌ శ్రీనికకు రాష్ట్ర అవార్డు


అవార్డు అందుకుంటున్న శ్రీనిక

సిరిసిల్లటౌన్‌: తెలంగాణ ఉద్యమ సమయంలో వీరోచితంగా పోరాడిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచర్ల వెంకన్న కుమార్తె డాక్టర్‌ శ్రీనిక, ఆయన భార్య సత్యకుమారిలకు రాష్ట్రస్థాయి అవార్డులు దక్కాయి. సావిత్రిబాయి పూలే అవార్డులను ఆలిండియా వర్కింగ్‌ జర్నలిస్టు అసోసియేషన్‌ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన కార్యక్రమంలో పురస్కారాలు అందించారు. ఉద్యమ సమయంలో తనకు వెన్నంటి నిలిచిన కుటుంబ సభ్యులను జర్నలిస్టులు గుర్తించి అవార్డులు ఇచ్చినందుకు అసోసియేషన్‌ జాతీయ అధ్యక్షుడు కోటేశ్వర్‌రావు, జాతీయ ఓబీసీ సమాఖ్య కార్యవర్గానికి వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు.

### కాంగ్రెస్‌లోకి బీఆర్‌ఎస్‌ నాయకులు

ముస్తాబాద్‌ : బీఆర్‌ఎస్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్‌లోకి చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. ముస్తాబాద్‌ మండలానికి చెందిన బీఆర్‌ఎస్‌ సీనియర్‌ నాయకులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమైన సమాచారం. ఈమేరకు హైదరాబాద్‌లో కాంగ్రెస్‌ పార్టీ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిని రెండు రోజుల క్రితం కలిసి మంతనాలు చేశారని తెలిసింది. వీరంతా త్వరలోనే మంత్రులు పొన్నం ప్రభాకర్‌, శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్‌ కండువా కప్పుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నారని తెలిసింది. అయితే బీఆర్‌ఎస్‌ ముఖ్య నేతలు పార్టీ మారబోతున్న నాయకులను బుజ్జగిస్తున్నట్లు తెలిసింది. బీఆర్‌ఎస్‌లో అవమానాలు భరించలేక.. ఎలాంటి పనులు చేయలేకనే తమ పూర్వ పార్టీని చేరుతున్నామని పలువురు నేతలు స్పష్టం చేస్తున్నారు.

### నూతన కార్యవర్గం


ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

కోనరావుపేట: మండలంలోని నాగారంలో రైతుమిత్ర సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా దుంపెట నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా మేకల ప్రకాశ్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కొమ్ము మల్లయ్య, కార్యదర్శిగా ఊరడి గంగయ్య, డైరెక్టర్లుగా గోపాడి మధుసూదన్‌రావు, బాస జనార్దన్‌, బొమ్మెన భాస్కర్‌రావు, అప్పాల భూమయ్య, సైండ్ల శ్రీనివాస్‌, భూమయ్య, కొమ్ము చంద్రయ్య, బొడ్డు ప్రబాకర్‌, దేవరాజు, అంజయ్య, రామచంద్రం, బా లయ్య, మల్లయ్య, రాజయ్య ఎన్నికయ్యారు.

### సన్మానం

వీర్నపల్లి: మండలకేంద్రంలోని అంబేడ్కర్‌ నగర్‌ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వకుళను గురువారం విద్యార్థులు, ఎస్‌ఎంసీ చైర్మన్‌ జోసెఫ్‌ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగమణి, అంగన్‌వాడీ టీచర్‌ వినయకుమారి, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు వైద్య పరీక్షలు

గంభీరావుపేట: మండలకేంద్రంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం రాష్ట్రీయ బాలల స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పలువురు విద్యార్థినులకు మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారి అరుణ, ఫార్మాసిస్టు నరేందర్‌,తదితరులు పాల్గొన్నారు.

# బెంబేలెత్తిస్తున్న గ్రామసింహాలు

- వరుస దాడులతో జంకుతున్న జనం
- వారంరోజుల వ్యవధిలో 30 గొర్రెలకు పైగా మృత్యువాత
- పట్టించుకోని అధికారులు


కుక్కలదాడిలో మృత్యువాతపడిన గొర్రెలు (ఫైల్‌)

ముస్తాబాద్‌: వీధికుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. ముస్తాబాద్‌, పోతుగల్‌ గ్రామాల్లో కుక్కల బెడద తీవ్రమైంది. ఫలితంగా మూగ జీవాలు మృత్యువాత పడుతుండగా ప్రజలను గాయపరుస్తున్నాయి. అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని పోతుగల్‌లో నెలరోజుల వ్యవధిలో పలువురిపై దాడిచేసి గాయపర్చాయి. నవంబర్‌ 30న ఎన్నికల రోజు పోతుగల్‌ పోలింగ్‌ కేంద్రం వద్ద ఓటు వేసేందుకు వచ్చిన పది మందితో పాటు బీఎస్పీ అభ్యర్థి పిట్టల భూమేశ్‌ను గాయపర్చాయి. వారం రోజుల క్రితం పెంటయ్యకు చెందిన గొర్రెల మందపై దాడి చేసి 10 గొర్రెలు, 3వ తేదీన గంగాళ్ల ఐలయ్యకు చెందిన గొర్రెల మందపై దాడిచేసి 25 గొర్రెలను హతమర్చాయి. దీంతో గొర్రెల కాపరులు రూ.4లక్షల వరకు నష్టం వాటిల్లింది.

**చర్యలేవీ ?**

పంచాయతీ అధికారులు కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలి. పోతుగల్‌, ముస్తాబాద్‌ గ్రామాల్లో వీధికుక్కలు సంఖ్య పెరుగుతోంది. చికెన్‌ సెంటర్లు, హోటళ్లు, మాంసాహార వ్యర్థాలను విచ్చలవిడిగా బయట పారవేయడంతో వాటిని తింటున్నాయి. వ్యర్థాలు దొరకని పరిస్థితుల్లో కుక్కలు మనుషులు, గొర్రెలపై దాడులు చేస్తున్నాయి. కుక్కల నియంత్రణకు ట్యూబెక్టమీ, వాసెక్టమీ ఆపరేషన్లు చేయాలి. కుక్కకాటుకు గురైన బాధితులకు యాంటీరేబిస్‌ టీకాలు వేయించాలి. ముఖ్యంగా గొర్రెల మందలపై దాడులు చేయకుండా కాంపౌండ్‌, రక్షణ చర్యలు తీసుకోవాలి.

**రాత్రిపూట దాడులు**

చాలాగ్రామాల్లో కుక్కల నియంత్రణకు వధించడమే లక్ష్యంగా గతంలో పనిచేసేవారు. ఇప్పుడు చట్టాలు కఠినంగా అమలు చేస్తుండడంతో వాటిని వధించేందుకు అధికారులు మొగ్గు చూపడం లేదు. దీంతో శునకాల సంఖ్య పెరిగిపోతోంది. రాత్రిపూట ఒంటరిగా వెళ్లేవారిని వెంబడిస్తూ దాడులు చేస్తున్నాయి. ముఖ్యంగా వాహనాలపై వెళ్లేవారిపై, గొర్రెల మందలపై రాత్రివేళల్లోనే దాడులు చేస్తుండటంతో మృత్యువాతపడుతున్నాయి. మూగ జీవాలను హింసిస్తే చర్యలు తీసుకునే అవకాశాలు ఉండటంతో అధికారులు వాటి నియంత్రణకు జంకుతున్నారు.

#### ఇరవై గొర్రెల్ని హతమార్చాయి



గ్రామంలో గొర్రెల మందపై కుక్కలు దాడి చేసి 20 గొర్రెలను హతమార్చాయి. చుట్టూ ప్రహరీ ఉన్నా పైనుంచి దూకి చంపివేశాయి. రూ.2 లక్షల నష్టం జరిగింది. కుక్కలబారినుంచి గొర్రెల మందను కాపాడాలి.

– గంగాళ్ల ఐలయ్య, పోతుగల్‌

#### దారివెంట వెంబడిస్తున్నాయి



దారివెంట వెళ్తుంటే కుక్కలు గాయపరుస్తున్నాయి. గ్రామంలో ఇప్పటికే పదిమందిని గాయపర్చాయి. వారం రోజుల వ్యవధిలో 30 గొర్రెలను హతమార్చాయి. వీధి కుక్కల బారినుంచి కాపాడాలి. అధికారులు చర్యలు తీసుకోవాలి.

– బండారి దేవయ్య, పోతుగల్‌

#### చర్యలు చేపట్టాలి



గ్రామంలో కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. వ్యర్థపదార్థాలను ఆరు బయట పడవేయకుండా చూసుకోవాలి. జంతు సంరక్షణ చట్టం ప్రకారం కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

– మహ్మద్‌ అఫర్‌, కార్యదర్శి, పోతుగల్‌

# పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


ఎల్లారెడ్డిపేట : మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్‌


బోయినపల్లి: విలాసాగర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న నాయకులు


తంగళ్లపల్లి: దరఖాస్తులు స్వీకరిస్తున్న జెడ్పీటీసీ మంజుల రెడ్డి

ఎల్లారెడ్డిపేట/గంభీరావుపేట(సిరిసిల్ల): నిరుపేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్‌, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజాపాలనకు జిల్లాలో మంచిస్పందన వస్తోందన్నారు. అంతకుముందు వేణుగోపాలస్వామి ఆలయంలో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ కమిటీ చైర్మన్‌ గడ్డం జితేందర్‌, వైస్‌ చైర్మన్‌ గంట వెంకటేశ్‌గౌడ్‌ ఘనంగా సన్మానించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీడీవో చిరంజీవి,తహశీల్దార్‌ రామచంద్రం, సర్పంచ్‌ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీలు నాగరాణి, అనసూయ, బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు గౌస్‌,రాంరెడ్డి, రాజేందర్‌, సాహెబ్‌, శ్రీనివాస్‌ రెడ్డి, పాల్గొన్నారు.

**ప్రజాసంక్షేమం కోసమే ఆరు గ్యారంటీలు**

ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలుచేస్తోందని, ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్‌ ఆది శ్రీనివాస్‌ అన్నారు. మండలకేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభను సందర్శించారు. సర్పంచ్‌ కటకం శ్రీధర్‌పంతులు, సెస్‌ మాజీ వైస్‌ చైర్మన్‌ కొండూరు గాంధీ, కాంగ్రెస్‌ పార్టీ జిల్లా నాయకులు కొమిరిశెట్టి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

**తంగళ్లపల్లి(సిరిసిల్ల):** మండలంలోని పాపయ్యపల్లెలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమాన్ని అడిషనల్‌ కలెక్టర్‌ (స్థానిక సంస్థలు) గౌతమి పరిశీలించారు. తహసీల్దార్‌ వెంకటలక్ష్మి, ఏపీవో నాగరాజు, సర్పంచ్‌ రేవతి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వెంకట్రావుపల్లెలో..**

ఇల్లంతకుంట మండలం వెంకట్రావుపల్లిలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంపీపీ వుట్కూరి వెంకటరమణ రెడ్డి ప్రారంభించారు.

**ఎల్లారెడ్డిపేట:** మండలంలోని రాచర్లగుండారం, రాగట్లపల్లి, ఎల్లారెడ్డిపేటలో నిర్వహించిన ప్రజాపాలనకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి దరఖాస్తులు చేసుకున్నారు. ఎల్లారెడ్డిపేటలో 2853, గుండారంలో 473, రాగట్లపల్లిలో 137 మంది దరఖాస్తులు చేసుకున్నారు.

**తంగళ్లపల్లి:** ప్రజాపాలనను మండలవాసులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ పూర్మాని మంజుల రాంలింగారెడ్డి అన్నారు. పద్మనగర్‌, పాపయ్యపల్లె, రాళ్లపేట, ఓబులాపూర్‌ గ్రామాల్లో ప్రజాపాలనకు హాజరై దరఖాస్తుల స్వీకకరించారు. ఎంపీపీ పడిగెల మానస, ఎంపీడీవో పి.లచ్చాలు, తహసీల్దార్‌ వెంకటలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

**బోయినపల్లి:** మండలంలోని వరదవెల్లి, వెంకట్రావుపల్లి, విలాసాగర్‌ గ్రామాల్లో గురువారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. విలాసాగర్‌ గ్రామసభలో వేములవాడ ఆర్డీవో మధుసూదన్‌ పాల్గొని ప్రజలనుంచి దరఖాస్తులు స్వీకరించారు.

**కోనరావుపేట:** కొండాపూర్‌, కోనరావుపేట, ఎగ్లాస్‌పూర్‌, వెంకట్రావుపేట గ్రామాల్లో ప్రజాపాలన నిర్వహించారు. కొండాపూర్‌లో 440, కోనరావుపేటలో 1350, ఎగ్లాస్‌పూర్‌లో 206, వెంకట్రావుపేటలో 519 చొప్పున దరఖాస్తులు వచ్చా యి.

**రుద్రంగి:** సర్పంచ్‌ తండా గ్రామంలో అధికారులు ప్రజా పాలన దర ఖాస్తులు స్వీకరించారు. గ్రామ ప్రజల నుంచి 183 దర ఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మాలోతు శంకర్‌, వైస్‌ ఎంపీపీ పీసరి చిన్న భూమయ్య, ఎంపీవో సుధాకర్‌, కార్యదర్శి నాగరాజ్‌, వైద్య సిబ్బంది, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ప్రయాణంపై బీఆర్‌ఎస్‌ అక్కసు

- మహిళా కాంగ్రెస్‌ జిల్లా అధ్యక్షురాలు వనిత


మహిళా ప్రయాణికులతో మాట్లాడుతున్న వనిత

సిరిసిల్లటౌన్‌: రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం సక్సెస్‌ అవడంపై బీఆర్‌ఎస్‌ పార్టీ అక్కసు వెల్లగక్కుతుందని మహిళా కాంగ్రెస్‌ జిల్లా అధ్యక్షురాలు వనిత అన్నారు. గురువారం సిరిసిల్లలో బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణికులతో కాంగ్రెస్‌ నేతలు మాట్లాడారు. ఈ పథకం ముఖ్యంగా విద్యార్థులు, చిరు ఉద్యోగాలు, చిరు వ్యాపారులకు ఎంతో ఉపయుక్తంగా ఉందన్నారు. ఆటో, క్యాబ్‌ డ్రైవర్లకు కూడా ప్రభుత్వం త్వరలోనే రూ.12వేల ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. సీనియర్‌ నాయకురాలు ఆడెపు చంద్రకళ, వెల్మల స్వరూప, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# 'వికసిత్‌ భారత్‌ సంకల్ప యాత్ర'

బోయినపల్లి: మండలంలోని నీలోజిపల్లిలో గురువారం వికసిత్‌ భారత్‌ సంకల్ప్‌ యాత్ర చేపట్టారు. కేంద్రప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజల కోసం చేపడుతున్న అభివృద్ధి పథకాలపై ఎల్‌ఈడీ స్క్రీన్‌ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం క్యాలెండర్‌ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్‌ రవీదర్‌, టైపిస్ట్‌ వంశీ, పీహెచ్‌సీ డాక్టర్‌ రేణు ప్రియాంక, ఏఈవో శ్రీదేవి, ఈజీఎస్‌, ఐసీడీఎస్‌ సిబ్బంది, నా యకులు సింగిరెడ్డి బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించే రూ.10వేలు ఎక్కడ?

- ప్రజాపాలనలో అధికారులను నిలదీస్తున్న కాంగ్రెస్‌ నాయకులు

తంగళ్లపల్లి: ప్రజాపాలన కార్యక్రమ నిర్వహణ కోసం ఒక్కో గ్రామానికి రూ.10వేలు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం విదితమే. కాగా ఆ డబ్బులు ఎప్పుడు ఇస్తారు? ఎవరికి ఇస్తారు? అనే సందిగ్ధం నెలకొంది. సర్పంచులే తమ డబ్బులు ఖర్చుచేస్తూ ప్రజాపాలన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం రూ.10వేలు అందించింది కదా ఏర్పాట్లు ఇలా ఉన్నాయంటూ.. కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్‌ నాయకులు అధికారులను ప్రశ్నించడం విస్మయానికి గురిచేస్తోంది. మండలంలోని ఓ గ్రామంలో జరిగిన ప్రజాపాలనలో కాంగ్రెస్‌ యూత్‌ నాయకులు ప్రభుత్వం నుంచి అందిన డబ్బులు సరిగా ఖర్చుచేయడం లేదని తెలుపగా అక్కడున్నవారు అవాక్కయ్యారు.

## కౌన్సిలర్‌ భర్తపై కేసు

సిరిసిల్లక్రైం: ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకునేందుకు వెళ్లిన మహిళలను బెదిరించిన కౌన్సిలర్‌ భర్తపై కేసు నమోదు చేసినట్లు సీఐ ఉపేందర్‌ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. సిరిసిల్ల మున్సిపల్‌ పరిధిలోని అంబికానగర్‌కు చెందిన ఆడెపు చంద్రకళ 23వ వార్డునివాసి. సంబంధిత వార్డులోనే దరఖాస్తు చేసుకోవాలన్న విషయం మర్చి 37వార్డులో ప్రజాపాలనలో దరఖాస్తు చేసేందుకు వెళ్లింది. వార్డు కౌన్సిలర్‌ మాధవి భర్త దిడ్డి రాజు చంద్రకళను బెదిరించినట్లు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చి ఇబ్బందులకు గురిచేసినట్లు కౌన్సిలర్‌ మాధవి ఫిర్యాదు మేరకు ఆడెపు చంద్రకళతోపాటు వంగరి దేవదాసు, కొక్కుల రాజు, గడ్డం కిరణ్‌పై కేసు నమోదైనట్లు సీఐ తెలిపారు.

**మద్యం అమ్ముతున్న మహిళపై..**

సిరిసిల్లక్రైం: మద్యం కొనుగోలు చేసి అధిక రేట్లకు విక్రయిస్తున్న మున్సిపల్‌ పరిధి బాలాజీనగర్‌ పెద్దూర్‌కు చెందిన కడమంచి ఎలవ్వపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఆమె నుంచి రూ. 2,320 విలువైన మద్యం పట్టుకున్నట్లు పేర్కొన్నారు.

## వెల్జిపూర్‌కు బస్సును నడపాలి


డిపో మేనేజర్‌తో మాట్లాడుతున్న ఎంపీపీ

తంగళ్లపల్లి(సిరిసిల్ల): ఇల్లంతకుంట మండలం వెల్జిపూర్‌ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఎంపీపీ వుట్కూరి వెంకటరమణ రెడ్డి గురువారం ఆర్టీసీ సిరిసిల్ల డిపో మేనేజర్‌ను కోరారు. మానకొండూర్‌ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇచ్చిన హామీమేరకు ఉదయం 6:40కు రోజూ బస్సును నడపాలని కోరారు. దాంతోపాటు వెంకట్రావుపల్లె, సోమారంపేట, రేపాక, కిష్టాపూర్‌ గ్రామాల గుండా జేబీఎస్‌కు బస్‌ సౌకర్యం కల్పిస్తామని డిపో మేనేజర్‌ తెలిపారు.

# ప్రభుత్వ విప్‌ 'ఆది'కి సన్మానం


ఆది శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్‌ నాయకులు

గంభీరావుపేట(సిరిసిల్ల): ప్రభుత్వ విప్‌ ఆది శ్రీనివాస్‌ తొలిసారి గురువారం మండలకేంద్రానికి రాగా పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. పూలమాలలు, శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్‌, జిల్లా నాయకులు కొండూరు గాంధీబాబు, కొమిరిశెట్టి తిరుపతి, దొమ్మాటి నర్సయ్య, రాంచంద్రారెడ్డి, మండలశాఖ అధ్యక్షుడు హమీద్‌, నాయకులు భూమరాజం, రా జు గౌడ్‌, సురేశ్‌, తాజ్‌, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

**ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల):** బీఆర్‌ఎస్‌కు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి హాజరైన ఆది శ్రీనివాస్‌ సమక్షంలో బీఆర్‌ఎస్‌కు చెందిన పలువురు నాయకులు గంట వెంకటేశ్‌ గౌడ్‌, రాచర్ల గొల్లపల్లికి చెందిన పందిర్ల సుధాకర్‌గౌడ్‌, ఎల్లారెడ్డిపేట శ్వేత మున్నూరుకాపు సంఘం మహిళ మేగి మమత పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**అయ్యప్ప పడిపూజలో 'ఆది'**

సిరిసిల్లటౌన్‌: సిరిసిల్లలోని హరిహరపుత్ర అయ్యప్ప ఆలయంలో పట్టణ కాంగ్రెస్‌ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్‌ తనయుడు ప్రమోద్‌ ఆధ్వర్యంలో పడిపూజ మహోత్సవం జరిగింది. ప్రభుత్వ విప్‌, వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్‌ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్‌ పాల్గొని పూజలు నిర్వహించారు. కాంగ్రెస్‌ నేతలు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# క్యాలెండర్‌ ఆవిష్కరించిన కేటీఆర్‌


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కేటీఆర్‌, తదితరులు


కేటీఆర్‌ను కలిసిన ఎల్లారెడ్డిపేట నాయకులు

సిరిసిల్ల: సిరిసిల్ల మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ జిందం కళ చక్రపాణి రూపొందించిన 2024 క్యాలెండర్‌ను బీఆర్‌ఎస్‌ రాష్ట్ర అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌ గురువారం హైదరాబాద్‌ తెలంగాణ భవన్‌లో ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్లను సిరిసిల్ల పట్టణంలో ఇంటింటికీ ఉచితంగా పంపిణీ చేయనున్నారు. కార్యక్రమంలో టెస్కాబ్‌ చైర్మన్‌ కొండూరి రవీందర్‌రావు, మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ జిందం కళ చక్రపాణి, బీఆర్‌ఎస్‌ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, వైస్‌ చైర్మన్‌ మంచె శ్రీనివాస్‌, బీఆర్‌ఎస్‌ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్‌ కౌన్సిలర్లు దూస వినయ్‌, శ్రీనివాస్‌, దిడ్డి మాధవి, గడ్డం లత, బీఆర్‌ఎస్‌ నాయకులు సందీప్‌, అక్రమ్‌, ప్రభాకర్‌ తదితరులు పాల్గొన్నారు.

**ఆలయానికి రూ.30లక్షల విరాళం**

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేటలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయం నిర్మాణానికి రూ.30 లక్షల విరాళం ఇచ్చేందుకు కేటీఆర్‌ అంగీకారం తెలిపినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు నంది కిషన్‌ తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ నిర్మాణానికి మొదటి విడతలో టీటీడీ రూ.1.80కోట్లు మూడు నెలల క్రితమే మంజూరు చేసింది. రెండో విడత రూ.90 లక్షల మంజూరుకు, రూ.30 లక్షల కాంట్రిబ్యూషన్‌ చెల్లించాలని టీటీడీ కోరగా కేటీఆర్‌ ముందుకొచ్చారు. బీఆర్‌ఎస్‌ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జెడ్పీటీసీ చీటి లక్ష్మణరావు, సెస్‌ డైరెక్టర్‌ కృష్ణహరి, సింగిల్‌విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి తదితలరులున్నారు.

# ఇంటింటికీ అయోధ్య రాముని అక్షింతలు


గొల్లపల్లిలో ఇంటింటికీ రాములవారి అక్షింతలు పంపిణీ చేసున్న నాయికులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లిలో అయోధ్య రాములవారి అక్షింతలను గురువారం సర్పంచ్‌ పాశం సరోజన ఆధ్వర్యంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. ముందుగా అక్షింతలను గ్రామ పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. శ్రీ సీతారామస్వామి ఆలయంలో అక్షింతలకు ప్రత్యేక పూజలు చేసి గ్రామంలో ఇంటింటికీ అందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ దేవయ్య, వేద పండితులు దయానంద్‌ శర్మ, విద్యాసాగర్‌ శర్మ, కృష్ణమూర్తి శర్మ, మహిళలు పాల్గొన్నారు.

**సిరిసిల్లటౌన్‌:** జిల్లాకేంద్రంలోని గాంధీనగర్‌లో గురువారం అయోధ్య రామమందిర అక్షింతలను పంపిణీ చేశారు. మున్సిపల్‌ మాజీ చైర్మన్‌, బీజేపీ సీనియర్‌ నాయకుడు ఆడెపు రవీందర్‌ నేతృత్వంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు బియ్యంకార్‌ శ్రీనివాస్‌, చీకోటి అనిల్‌ కుమార్‌, వేముల పోశెట్టి, గాజుల వేణు, రాజేందర్‌ తదితరులున్నారు.

## ఆలయ కమిటీ ఎన్నిక

వేములవాడరూరల్‌: మండలంలోని ఎదురుగట్ల శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థాన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా సర్పంచ్‌ సోయినేని కరుణాకర్‌, పొన్నం మహేశ్‌, కమిటీ చైర్మన్‌గా సంపెట గంగరాజు, ఉపాధ్యక్షుడిగా నరెడ్ల రాఘవరెడ్డి, పొన్నం బాలయ్య, ప్రధాన కార్యదర్శిగా సోయినేని రాజు, కోశాధికారిగా కోడెం గంగాధర్‌, కార్యదర్శిగా చంద్రగిరి ప్రకాశ్‌, నరెడ్ల గంగారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పొన్నం నాగేందర్‌, రామస్వామి, మారపెల్లి కరుణాకర్‌, లింగంపల్లి చందు, ఎగుర్ల పర్శరాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని సర్పంచ్‌ కరుణాకర్‌ శాలువాతో సత్కరించారు.





## చలాన్లు చెల్లిస్తున్నారు

జిల్లావాసులు ట్రాఫిక్‌ చలాన్లను ఉత్సాహంగా చెల్లిస్తున్నారు. ప్రభుత్వం అందించిన డిస్కౌంట్‌ను సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ మేరకు సిరిసిల్ల ట్రాఫిక్‌ ఎస్సై సముద్రాల రాజు నేతృత్వంలో ట్రాఫిక్‌ పోలీసులు వాహనదారులకు పెండింగ్‌ పెనాల్టీ చెల్లింపులపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వం చలాన్లపై భారీగా తగ్గింపు ఇవ్వగా ఇలా ఆనందంగా ఫైన్లు చెల్లిస్తున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్‌ రాజన్న సిరిసిల్ల

